నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

మంగళవారం 7 నవంబర్ 2023 TUESDAY, NOVEMBER 7, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




## గుట్టలో 14 నుంచి కార్తిక మాసోత్సవాలు

డిసెంబర్ 12 వరకు కార్యక్రమాలు

6 బ్యాచ్‌ల్లో సత్యనారాయణ వ్రతాలు

27న కార్తిక శుద్ధ పౌర్ణమికి ప్రత్యేకం

8

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఈ నెల 14 నుంచి డిసెంబర్ 12 వరకు కార్తిక మాసం ఉత్సవాలను నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రానున్నం దున సత్యనారాయణ వ్రతాల నిర్వహణ ప్రక్రియలో మార్పులు చేశారు. ప్రస్తుతం రోజూ 4 బ్యాచ్‌లలో వ్రతాలు నిర్వహిస్తుం డగా కార్తిక మాసంలో 6 బ్యాచ్‌లను చేయనున్నారు. ఈ నెల 27న కార్తిక శుద్ధ పౌర్ణమి సందర్భంగా 8 బ్యాచ్‌లలో వ్రతాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆలయ ఈఓ గీత సోమవారం వివరాలు వెల్లడించారు. వ్రతాలకు నేరుగా గానీ, ఆన్‌లైన్‌లోగానీ టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

– యాదగిరిగుట్ట, నవంబర్ 6



ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ బండ ప్రకాశ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు

# ముదిరాజ్ బిడ్డలు బీఆర్ఎస్ వైపే

6లో..

సీఎం కేసీఆర్ పాలనలోనే అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు

ఐక్యతతో మరింత అభివృద్ధి సాధించుకుందాం : ఎమ్మెల్సీ బండ ప్రకాశ్ ముదిరాజ్

విపక్షాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరిలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం

అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్న బీఆర్ఎస్ సర్కారు వైపే ముదిరాజ్‌లు ఉన్నారని, సీఎం కేసీఆర్ పాలనను మరోసారి కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌ముదిరాజ్ అన్నారు. భువనగిరిలో సోమవారం నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని, మరోసారి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ భువనగిరిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపానని, ఎన్నికల్లో విపక్షాల అభ్యర్థులకు డిపాజిట్ రాకుండా చేయాలని కోరారు. పెద్ద సంఖ్యలో ముదిరాజ్‌లు హాజరై బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు.

– భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 6

## అభివృద్ధిని చూసి ఆదరించండి

కాంగ్రెస్ మాటలు నమ్మితే గోస పడుతాం

సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి



ఆలేరు మండలం టంగుటూరులో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి

2లో..




మోటకొండూర్‌లోని బీసీ గురుకుల పాఠశాల భవనం

సమైక్య రాష్ట్రంలో పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షగానే ఉండేది. దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాలంటే ఆర్థిక భారం. ఉన్నత వర్గాలకు దీటుగా రాణించలేక చాలా మంది విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో వెనుకబడి పోయేవారు. ఈ నేపథ్యంలో పేదలు, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన చదువుతోపాటు ఉచిత భోజన వసతి కల్పిస్తూ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 30 మహాత్మా జ్యోతి రావు పూలే గురుకులాలను ఏర్పాటు చేశారు. వాటిలో 17,780 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏటా రూ. 1.25 లక్ష ఖర్చు చేస్తున్నది. హైస్కూల్ స్థాయి నుంచి డిగ్రీ వరకు గురుకులాలు కొనసాగుతుండగా ఎంతో మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు. క్రీడల్లోనూ సత్తా చాటుతున్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్య అందుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– యాదగిరిగుట్ట, నవంబర్ 6

4లో..

# పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ విద్య

గురుకులాల ఏర్పాటుతో పేదలకు చేరువైన నాణ్యమైన చదువు



మోటకొండూర్‌లోని బీసీ గురుకుల విద్యార్థినుల వాలీబాల్ టీమ్

హాస్టల్‌తోపాటు సకల సౌకర్యాలు

ఉమ్మడి జిల్లాలో 30 మహాత్మా జ్యోతి రావుపూలే గురుకులాలు.. 17,780 మంది విద్యార్థులు

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తున్న విద్యార్థులు

ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏటా రూ.1.25 లక్షల ఖర్చు

నెరవేరిన సీఎం కేసీఆర్ సంకల్పం

## మూడోరోజు 8 నామినేషన్లు

భువనగిరికి 4, ఆలేరుకు 4 దాఖలు

3